క్లుప్తంగా

త్రీ ఫేజ్ కరెంట్ సరఫరా వేళల్లో మార్పులు

కారెంపూడి: మండలంలో వ్యవసాయ పంపుసెట్లకు ఆదివారం ఉదయం 6 గంటల నుంచి పది గంటలకు వరకు మాత్రమే త్రీ ఫేజ్ విద్యుత్తు సరఫరా ఉంటుందని ఆ తర్వాత కరెంటు ఉండదని మండల ఏఈ కోటేశ్వరరావు శనివారం సాయంత్రం తెలిపారు. విద్యుత్తు లైన్ల మరమత్తులు నిమిత్తం సరఫరా వేళలను కుదించి ఉదయానికి మార్చడం జరిగిందన్నారు. మండలంలోని రైతులు ఉదయాన్నే పొలాల కెళ్లి నీరు పెట్టుకోవాలని కోరారు. మరమ్మతులు పూర్తయిన తర్వాత మళ్లీ సరఫరా పునరుద్ధరణ జరుగుతుందని ఏఈ పేర్కొన్నారు.

వ్యక్తి అదృశ్యంపై ఫిర్యాదు



దుర్గి: మండలంలోని అడిగొప్పల గ్రామానికి చెందిన వ్యక్తి ఈ నెల 7వ తేదీన ఇంటి నుంచి బయలుదేరి వెళ్లిన వ్యక్తి తిరిగి రాలేదని బంధువులు స్థానిక పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. శుక్రవారం పోలీసులు తెలిపిన వివరాల మేరకు మండలంలోని అడిగొప్పల గ్రామానికి చెందిన కొనకంచి నరసింహ్మారావు, 37సం''రాల వ్యక్తి ఇంటి నుంచి వెళ్ళేటప్పుడు తెల్లచొక్క, ఇటుకరంగు లుంగీ, కోల ముఖము, చామనఛాయ రంగులో ఉంటాడని, ఇంటికి తిరిగి రాలేదని కుటుంబ సభ్యులు, బంధువులు ఆవేదన వ్యక్తం చేశారు. ఆచూకి తెలిసిన వారు : 9440796242, 9440796228లకు సమాచారమందించాలని పోలీసులు కోరారు.

నేడు గర్భిణులకు సీమంతం

మాచర్ల: వాసవి క్లబ్ మాచర్ల చెన్నకేశవ ఆధ్వర్యంలో గత కొంత కాలంగా పేదలకు, వృద్ధులకు, అనాథలకు సేవా కార్యక్రమాల ద్వారా తమ వంతు సహాయ సహకారాలందిస్తున్నట్లు అధ్యక్షులు ఓరుగంటి చెన్నకేశవరావు తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం, వడ్డెర పాలెం ప్రాంతంలో గర్భిణులకు 100 మందికి సీమంతం కార్యక్రమం నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ప్రతి గర్భిణి పాల్గొనాలని పేర్కొన్నారు. సీమంతం కార్యక్రమంలో పాల్గొన్న వారికి సంప్రదాయ బద్ధంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో వ్యవస్థాపక అధ్యక్షుడు తిరివీధి వెంకట నాగేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి పందరి నరసింహారావు, జోన్ చైర్మన్ మేడం నాగేశ్వరరావు, జాయింట్ సెక్రెటరీ బచ్చు రాజ్‌కుమార్, కోశాధికారి ముప్పవరపు నాగార్జున పలువురు సభ్యులు సమక్షంలో నిర్వహించనున్నట్లు తెలిపారు.

గ్యాస్ లీకై మహిళకు తీవ్ర గాయాలు



మాచవరం: గ్యాస్ లీక్ కావడంతో చీరెకు నిప్పంటుకొని మహిళకు తీవ్ర గాయాలైన ఘటన మండలంలోని గంగిరెడ్డి పాలెం గ్రామంలో శనివారం చోటుచేసుకుంది. తెలిసిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన షేక్ కలీమా వంట చేసేందుకు గ్యాస్ పొయ్యి వెలిగించి, నిత్యావసర సరుకులు తెచ్చుకునేందుకు దుకాణం వద్దకు వెళ్లింది. కొంత సేపటి తర్వాత ఇంటికి వచ్చి తలుపు తీసింది. అప్పటికే గ్యాస్ లీకై వంట గది నిండా కమ్ముకుపోయింది. గ్యాస్ వాసన రావడంతో, గ్యాస్ పొయ్యి ఆపేందుకు ప్రయత్నించడంతో చీరెకు నిప్పంటుకుంది. ఒక్కసారిగా లీకైన గ్యాస్ మంటలతో గదిలోని సామాన్లు, గది తలుపులు పూర్తిగా కాలిపోయాయి. ఈ ఘటనలో మహిళ అక్కడికక్కడే కుప్పకూలిపోయింది. మహిళ ఛాతి బాగం, శరీర బాగాలు కాలిపోవడంతో తీవ్ర గాయాలయ్యాయి.

నేటి నుంచి చౌడేశ్వరీ ఏకాదశ జ్యోతి మహోత్సవం

నరసరావుపేట ఈస్ట్: పాతూరులోని శ్రీ చౌడేశ్వరీ అమ్మవారి ఏకాదశ జ్యోతుల మహోత్సవాన్ని ఈ నెల 23 నుంచి 25 వరకు వైభవంగా నిర్వహిస్తున్నట్లు శ్రీతొగట వీర క్షత్రియ అభివృద్ధి సంఘం ప్రతినిధులు శనివారం తెలిపారు. 23న ఆదివారం ఉదయం అమ్మవారికి ప్రత్యేక పూజలతో ఉత్సవాలు ప్రారంభమవుతాయి. సాయంత్రం ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి ఉత్సవాలలో పాల్గొని అమ్మవారి కుంకుమ బండ్లు ఊరేగింపును ప్రారంభిస్తారు. 24న సోమవారం అమ్మవారికి పొంగళ్లు, మొక్కుబడులు సమర్పించుకుంటారు. సాయంత్రం ఆనకట్ట నిర్మాణం చేపడతారు. అర్ధరాత్రి ఒంటి గంట సమయంలో అమ్మవారికి త్రినేత్ర అలంకరణ నిర్వహించి, హోమ గుండ ప్రజ్వలన, జ్యోతుల ఊరేగింపు ప్రారంభిస్తారు. 25న మంగళవారం ఉదయం జ్యోతులు హోమ గుండ ప్రవేశం చేసి ఆనకట్ట వద్దకు చేరుకోవడంతో ఉత్సవాలు ముగుస్తాయి.

నేడు యడ్లపాడులో వైద్యశిబిరం

యడ్లపాడు: స్థానిక పీఆర్ విజ్ఞాన కేంద్రంలో ఆదివారం ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు ముత్తవరపు రవీంద్ర బాబు, సామినేని శ్రీనివాస్, గోనుగుంట్ల కిరణ్ తెలిపారు. యడ్లపాడు గ్రామ అభివృద్ధి కమిటీ, లింగారావుపాలెం విజన్ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో షుగర్, బీపీ వ్యాధిగ్రస్తుల కోసం ఏర్పాటు చేసే ఈ శిబిరంలో డాక్టర్ లింగమల్ల భాస్కర్, డాక్టర్ నూతలపాటి షణ్ముఖం, డాక్టర్ గుంటుపల్లి సుమ సేవలు అందిస్తారని వారు పేర్కొన్నారు.

మైనార్టీల అభివృద్ధికి మా వంతు కృషి



రంజాన్ ప్రార్థనల్లో ముస్లిం పెద్దలతో ప్రభుత్వ విప్ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, ముస్లింలు



నమాజ్ చేస్తున్న ముస్లింలు



పిడుగురాళ్ల జానపాడు రోడ్డులోని ఈద్గా వద్ద ప్రత్యేక ప్రార్థనలో పాల్గొన్న ఎమ్మెల్యే కాసు



రెంటచింతల రేగులమాణ్యం కాలనీలోని ఈద్గాలో ప్రత్యేక ప్రార్థనలు చేస్తున్న ముస్లింలు



దాచేపల్లిలోని ఈద్గాలో ఏర్పాటు చేసిన ప్రత్యేక నమాజ్‌లో ప్రసంగిస్తున్న ముస్లిం మత పెద్దలు



మాచవరంలో ఈద్గా వద్ద ప్రార్థనకు హాజరైన ముస్లింలు

ప్రభుత్వ విప్ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి

మాచర్ల: నియోజక వర్గంలో ముస్లింలంటే పిన్నెల్లి కుటుంబానికి ఎప్పటి నుంచో అభిమానం. స్వర్గీయ సుందరరామిరెడ్డి నుంచి ఇప్పటి వరకు ముస్లింల అభివృద్ధికి కృషి చేస్తున్నాము.. ప్రతి ముస్లిం కుటుంబాన్ని ఆదుకొని మైనార్టీల అభివృద్ధికి మా వంతు కృషి చేస్తామని ప్రభుత్వ విప్ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. శనివారం ఈద్గాలో రంజాన్ ప్రత్యేక ప్రార్థన అనంతరం వేలాది మంది ముస్లింలనుద్దేశించి ప్రభుత్వ పీఆర్కే మాట్లాడారు. ఏడాది కాలంలోనే రూ. 2కోట్లతో ముస్లింల అభివృద్ధికి కృషి చేయడం జరిగిందన్నారు. అందులో బాగంగా తన సొంత నిధులు కేటాయించి రూ. 35 లక్షలతో ఈద్గాను ఆధునీకరించడం జరిగిందన్నారు. అదే విధంగా గ్రౌండ్ బాగు చేయడంతో పాటు ఈద్గా చుట్టూ రూ. 33 లక్షలతో ప్రహరీగోడ నిర్మించామన్నారు. రహమానియా మసీదుకు రూ. 10లక్షలు కేటాయించి అభివృద్ధి చేయడంతో పాటు సిమెంట్ రోడ్డు నిర్మించామన్నారు. కబరస్తాన్‌కు నిధులు కేటాయించామన్నారు. నియోజక వర్గంలో వెల్దుర్తి, దుర్గి, రెంటచింతల, కారంపూడి, మాచర్ల మండలాలలో ఆయా మసీదులను అభివృద్ధి చేయటానికి కోటి రూపాయలకు పైగా కేటాయించడం జరిగిందన్నారు. కారంపూడి, దుర్గి కమ్యూనిటీ హాలు నిర్మాణానికి చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈద్గాలో ప్రార్థనలు చేయడానికి ప్రతి ఏడాది రూ. 75 వేలు ఇస్తామని, వచ్చే ఏడాది నుంచి సౌకర్యాల నిమిత్తం రూ. 1.50లక్షల నిధులు ఇచ్చేలా చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో ఖాజీబాజీ, మూడు జిల్లాల వైఎస్సార్ సీపీ కన్వీనర్ పిన్నెల్లి వెంకట్రామిరెడ్డి, ముస్లిం చైర్మన్ బోయ రఘురామిరెడ్డి, ముస్లిం పెద్దలున్నారు.

పిడుగురాళ్ల: నియోజకవర్గంలోని ఏ ముస్లింకు కష్టమొచ్చినా తాను వెన్నంటి ఉంటానని, వారికి ఏ కష్టం వచ్చినా తనను సంప్రదించాలని గురజాల నియోజకవర్గ ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి అన్నారు. పట్టణంలోని జానపాడు రోడ్డులో గల ఈద్గా వద్ద రంజాన్ పర్వదినం సందర్భంగా ఈద్గా వద్ద ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొదటి నుంచి కాసు కుటుంబం ముస్లిం సోదరులతో ఎంతో అవినాభవ సంబంధం ఉందని తెలియజేశారు. రెండు నెలల్లో పట్టణంలోని షాదీఖానాపై అంతస్తు ఏసీ పనులను మొదలు పెడతామని తెలియజేశారు. ముస్లిం ఖబరస్థాన్ సుందరవణంగా తీర్చిదిద్దడానికి నిధులు సమకూరుస్తానన్నారు. పట్టణంలో ముస్లిం సోదరుల కోసం ఆటో నగర్‌లో సదుపాయాలను కల్పించి దానికి ఏపీజే అబ్దుల్ కల్లాం ఆటోనగర్ పేరు పెట్టామని తెలియజేశారు. అదేవిధంగా పట్టణంలోని 33 వార్డులోని పేదలైన వారందరికి ఇళ్లస్థలాలు కేటాయించామని తెలియజేశారు. పిడుగురాళ్ల పట్టణంలోని మంచినీటిని ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులు తాగాలని సూచించగా ఎవరు దానికి స్పందించలేదని ఆయన తెలియజేశారు. కృష్ణా పరివాహక ప్రాంతాల్లో ఫ్లోరైడ్ సమస్య ఉంటుంది కాబట్టి అందరికి శుద్ధి చేసిన కృష్ణా జలాలు ప్రతి ఇంటికి అందించాలనే సంకల్పంతోనే ముందుకు వెళ్తున్నామని ఆయన తెలియజేశారు. పట్టణాన్ని పట్టిపీడిస్తున్న ట్రాఫిక్ సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తున్నామన్నారు. జూన్ 31 కల్లా పిడుగురాళ్ల పట్టణంలోని బైపాస్ పూర్తి చేస్తామని చెప్పారు. పిడుగురాళ్ల పట్టణానికి అతి చెరువులోనే ప్రభుత్వ వైద్యశాల, హాస్పటల్ నిర్మాణం జరుగుతుందని త్వరలోనే వైద్య విద్య, హాస్పటల్ అందుబాటులోకి రాబోతుందని ఆయన తెలియజేశారు. నియోజకవర్గాన్ని అభివృద్ధి పథకంలో నడుపుతానని తెలియజేశారు.

ముస్లింలు చూపిస్తున్న అభిమానానికి ఎప్పటికి రుణపడి ఉంటానని తెలియజేశారు. కార్యక్రమంలో అంజుమన్ కమిటీ అధ్యక్షుడు ఎండీ ఉస్మాన్ మేస్త్రీ, పల్నాడు జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఎండీ గఫార్, నియోజకవర్గ మైనార్టీ నాయకులు ఎండీ జబ్బార్, పట్టణ మైనారిటీ అధ్యక్షుడు యూసుఫ్ జానీ, అంజుమన్ కమిటీ సెక్రటరీ షేక్ మస్తాన్‌వలి, పల్నాడు జిల్లా వక్ఫ్‌బోర్డు వైస్ చైర్మన్ ఎండీ రషీద్, ముఫ్తీ అబ్దుల్ ఖాదర్, ఆఫీస్ అబ్దుల్ ఖాదర్, మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ జిలానీ, ఖిద్మత్ టౌన్ కమిటీ అధ్యక్షుడు ఎండీ బాబర్, పట్టణ మైనార్టీ కౌన్సిలర్లు అబ్దుల్లా, సైదావలి, కరీముల్లా, జానీ, సైదావలి, మైనార్టీ సోదరులు ఎండీ సత్తార్, జానీ బాఉ, కరిముల్లా, ఎండీ రజాక్, సయ్యద్ బాషా, ఎండీ లతీఫ్, ఎండీ ఖయ్యూం, ఎండీ సిద్దిక్, యూత్ నాయకులు ఎండీ అలీం, అజీమ్, వైఎస్సార్ సీపీ నాయకులు గొట్టిముక్కల పవన్‌రెడ్డి, వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

దాచేపల్లి : పవిత్ర రంజాన్ పండుగను భక్తిశ్రద్ధలతో శనివారం జరుపుకున్నారు. రంజాన్ పండుగ సందర్భంగా నగర పంచాయతీతో పాటుగా మండలంలోని అన్ని మసీద్‌ల్లో ప్రత్యేక నమాజ్‌లు చేశారు. దాచేపల్లి జిల్లా పరిషత్ హైస్కూల్ ప్రాంగణంలోని ఈద్గా వద్ద ఏర్పాటు చేసిన నమాజ్‌కు అధిక సంఖ్యలో ముస్లింలు తరలివచ్చారు. మతపెద్దలు నమాజ్ చేసి అల్లా చూపిన మార్గంలో పయనించాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో నగర పంచాయతీ చైర్మన్ కొప్పుల సుబ్బమ్మ సాంబయ్య, వైస్ చైర్మన్ షేక్ ఖాదర్‌భాషా, వైఎస్సార్ సీపీ పట్టణ కన్వీనర్ షేక్ సుభానీ, మండల మాజీ కన్వీనర్ షేక్ జాకీర్‌హుస్సేన్, మార్కెట్ యార్డు డైరెక్టర్ బుగ్గల జానీ, కో ఆప్షన్ సభ్యుడు సయ్యద్ రఫీ, మాజీ ఎంపీటీసీ పూలకొట్టు జానీ, నాయకులు షేక్ మహ్మద్‌జానీ, సయ్యద్ మౌలాలీ, షేక్ పెదలాల, షేక్ సైదావలి, షేక్ సైదా, షేక్ పాప, కుంకులగుంట మస్తాన్‌వలి, షేక్ జలీల్, కొత్వాల్ సైదా పాల్గొన్నారు.

రెంటచింతల: ప్రపంచ శాంతిని..మతసామరస్యాన్ని చాటే పవిత్రదినమే రంజాన్ అని ముస్లిం గురువు మహమ్మద్ షఫీ అన్నారు. శనివారం రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకుని స్థానిక రేగుల మాణ్యం కాలనీలోని ఈద్గాలో ఆయన రంజాన్ ప్రాముఖ్యతను వివరించారు. దేవుడిని ప్రార్థించడమే కాదు తోటివారిని ప్రేమించే గుణాన్ని మనుషుల్లో నెలకొల్పుతుందన్నారు. మానవాళికి జీవన విధానం తెలిపే పవిత్ర ఖురాన్ ఆవిర్భవించిన నెల రంజాన్‌మాసం అన్నారు. ఆధ్యాత్మిక భావంతో జీవిస్తున్నప్పుడే వ్యక్తులలోని కామ, క్రోదాలు వంటి చెడులక్షణాలు దూరమౌతాయన్నారు. మండలంలోని వివిధ గ్రామాల్లో ఉన్న ఈద్గాలలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. రెంటచింతలలోని ముస్లిం సోదరులు పెద్దెత్తున ర్యాలీగా రేగుల మాన్యం కాలనీలోని ఈద్గాకు వెళ్లి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ వేడుకల్లో జామియా చైర్మన్ తండాసైదా, మజీద్, నూర్ మజీద్, బిలాల్ మజీద్ కమిటీల పెద్దలు చాంద్బాబు, దస్తగిరి, షేక్ ఇమామ స, ఐస్‌క్రీమ్ బుజ్జి, పలువురు మత పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

మాచర్ల: రంజాన్ పండుగను పురస్కరించుకుని వేలాది మంది 23వ వార్డులోని ఈద్గాలో ఖాజీబాజీ ఆధ్వర్యంలో జరిగిన ప్రార్థనలో పాల్గొని రంజాన్ ప్రత్యేక ప్రార్థన చేశారు. ఉదయం 9గం''లకల్లా వేలాది మంది చేరుకున్నారు. అందరూ ఈద్గాలో కూర్చొని రంజాన్ రోజున ప్రార్థన కార్యక్రమంలో అల్లాను వేడుకొంటూ నమాజ్ చేశారు. ఖాజీబాజీ ప్రత్యేక ప్రార్థన చేసి ముస్లింలకు ఆశీస్సులందజేసి ప్రార్థనా కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించి రంజాన్ యొక్క ప్రత్యేకత గురించి వివరించారు. ఈ కార్యక్రమానికి ప్రభుత్వ విప్ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, వైఎస్సార్ సీపీ మూడు జిల్లాల కో ఆర్డినేటర్ పిన్నెల్లి వెంకట్రామిరెడ్డి, మున్సిపల్ చైర్మన్ బోయ రఘురామిరెడ్డిలు ఈద్గాకు చేరుకొని రంజాన్ ప్రార్థనల్లో పాల్గొన్నారు.

కారెంపూడి: పవిత్ర రంజాన్ మాస ఉపవాస దీక్షలు ముగించి ముస్లింలు శనివారం రంజాన్ పండుగను జరుపుకున్నారు. స్థానిక ఆదినారాయణ కాలనీలో ఉన్న బిలాల్ మస్ జిద్ ఈద్గాలో జరిగిన నమాజులో వేలాదిగా ముస్లింలు పాల్గొన్నారు. అక్కడ మౌలానా ఖాజా, అమీర్ సాహెబ్ బుజ్జి రంజాన్ సందేశాన్నిచ్చారు.

మాచవరం: మండలంలోని పలు గ్రామాల్లో ముస్లింలు రంజాన్ పండుగను ఘనంగా జరుపుకున్నారు. ఒకరినొకరు హత్తుకొని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈద్గాల వద్దకు చేరుకుని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ముస్లిం మత పెద్దలు రంజాన్ సందేశాన్ని ప్రభోదించారు. సర్వమానవాళిని ఎళ్లవేళలా సుఖసంతోషాలతో కాపాడాలని అల్లాహ్‌ను వేడుకున్నారు.

దివ్యాంగులకు స్కూటీలు పంపిణీ



దివ్యాంగులకు స్కూటీలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి

దాచేపల్లి : దివ్యాంగులకు ప్రభుత్వం అండగా ఉందని ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి అన్నారు. దాచేపల్లి, పిడుగురాళ్ల, మాచవరం మండలాలకు చెందిన 10మంది దివ్యాంగులకు ప్రభుత్వం ఒకొక్కరికి లక్షరూపాయలు విలువ చేసే స్కూటీలను నారాయణపురం ఆర్‌అండ్‌బీ బంగ్లాలో ఎమ్మెల్యే కాసు శనివారం పంపిణీ చేశారు. దివ్యాంగులతో మాట్లాడి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. దివ్యాంగులతో కలిసి స్కూటీపై ఎమ్మెల్యే కాసు కాసేపు ప్రయాణించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాసు మాట్లాడుతూ ..దివ్యాంగులను అన్ని విధాలుగా ప్రభుత్వం ప్రోత్సహిస్తోందని, దివ్యాంగుల సంక్షేమం కోసం ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. కార్యక్రమంలో నగర పంచాయతీ చైర్మన్ కొప్పుల సుబ్బమ్మ సాంబయ్య, ఎంపీపీ కటకం జయశ్రీ, జెడ్పీటీసీ మూలగొండ్ల ప్రకాష్‌రెడ్డి, వైస్ చైర్మన్ కొమెరబత్తిన విజయ్‌కుమార్, మాజీ సర్పంచ్ బుర్రి విజయ్‌కుమార్‌రెడ్డి, కో ఆప్షన్ సభ్యుడు వేల్పుల ధర్మదేవ్, ఎంపీడీఓ సాంబశివరావు, కౌన్సిలర్లు నాగుబండి గురువులు, మందపాటి వీరారెడ్డి, నాయకులు కొలా జంపాలరెడ్డి, నాళం శ్రీనివాసరావు, కొర్రపాటి ఏర్రయ్య, కుందుర తిరుపతిరెడ్డి, ముక్యం ఎర్రబ్బాయి తదితరులు పాల్గొన్నారు.

మేడే ఉత్సవాలను జయప్రదం చేయాలి



ఉత్సవాలను జయప్రదం చేయాలని కరపత్రాన్ని ఆవిష్కరిస్తున్న ఎంసీపీఐ నాయకులు

పిడుగురాళ్ల : ప్రపంచ కార్మిక దినోత్సవాన్ని పురస్కరించుకుని మేడే ఉత్సవాలను జయప్రదం చేయాలని పిలుపునిస్తూ పట్టణంలోని సున్నపు బట్టీల వద్ద ఎంసీపీఐ ఆధ్వర్యంలో కరపత్రాలను ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఎంసీపీఐ రాష్ట్ర కమిటీ సభ్యులు పి. అబ్రహాం లింకన్ మాట్లాడుతూ మేడే స్ఫూర్తితో కేంద్ర అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలపై విరోచిత పోరాటాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం 44 కార్మిక చట్టాలను రద్దు చేసి వాటి స్థానంలో నాలుగు లేబర్ కోడ్‌లను తీసుకు వచ్చి కార్మికుల పొట్ట మీద కొట్టడం, కార్మికులు పోరాడి సాధించుకున్న 8 గంటల పని విధానాన్ని 12 గంటలకు పెంచడం సిగ్గుచేటని విమర్శించారు. కరాఖ్మిక ప్రజా వ్యతిరేక వినాదాలకు నిరసనగా కార్మికులంతా ఏకమై హక్కుల కోసం, కనీస వేతనం సమాన పనికి సమాన వేతనం, కనీస కూలి రేట్లు అమలకై ప్రభుత్వ రంగం సంస్థల రక్షణకై ఐక్య పోరాటలకు సిద్దమవ్వాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో ఎంసీపీఐ పల్నాడు జిల్లా అధ్యక్షుడు కృష్ణ, పీడీఎం రాష్ట్ర అధ్యక్షులు కె. శ్రీనివాసరావు, అబేద్కర్ ప్రచార సాధన సమితి అధ్యక్షులు దేగల అబ్రహాం, అర్పిఐ కుమార్, సీఐటీయూ నాయకులు కోటేశ్వరరావు, వీరంకయ్య, సత్యనారాయణ తదితరులు ఉన్నారు.

వైభవంగా తిరునాళ్ల

రొంపిచర్ల: మండలంలోని వీరవట్నం గ్రామ పరిధిలోని దద్దానాల మిట్ట ఆంజనేయస్వామి తిరునాళ్లను శనివారం వైభవంగా నిర్వహించారు. ఉదయం నుంచే మహిళలు పొంగళ్లు పొంగించి, స్వామికి నైవేద్యాలు సమర్పించారు. స్వామి ప్రత్యేక అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా నిర్వహించిన భజనలు, సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.

చిరు వ్యాపారులకు గొడుగుల పంపిణీ

నరసరావుపేట ఈస్ట్: వేసవి సందర్భంగా శ్రీ కల్పవల్లి సేవా ట్రస్టు ఆధ్వర్యంలో శనివారం గీతా మందిరంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో 80మందికి గ్లూకోస్-డి, సబ్జా గింజలు, ఖర్జూర, బొప్పాయి పండ్లు పంపిణీ చేశారు. ముగ్గురు చిరు వ్యాపారులకు గొడుగులను అయ్యప్పస్వామి దేవాలయం కమిటీ చైర్మన్ కొత్తూరి గోపి అందజేశారు. కార్యక్రమంలో ట్రస్టు అధ్యక్షుడు వెల్లంపల్లి కేశవరావు, శ్రీ వాసవీ మిత్ర మండలి అధ్యక్షుడు చేగు వెంకటేశ్వరరావు, రాయవరపు సురేష్, మండవ వెంకటరత్నం, నాగసరపు నరసింహారావు పాల్గొన్నారు.

మంచి నీటి ఎద్దడి లేకుండా చర్యలు

ప్రభుత్వ విప్ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి



మంచినీటి పథకాన్ని ప్రారంభించి మంచినీటిని మహిళలకు అందజేస్తున్న ప్రభుత్వ విప్ పీఆర్కే

మాచర్ల: మాచర్ల పట్టణంలోని ప్రతి వార్డులో మంచినీటి సమస్య లేకుండా బుగ్గవాగు రిజర్వాయర్ నుంచి పైపులైన్ తెచ్చి త్వరలోనే మంచినీటిని ఇంటింటికీ అందిస్తామని ప్రభుత్వ విప్ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. శనివారం పట్టణంలోని నెహ్రూనగర్‌లోని 4వ వార్డులో నూతనంగా ఏర్పాటు చేసిన ట్రాన్స్‌ఫార్మర్, పైప్‌లైన్‌ను ప్రభుత్వ విప్ పిఆర్కే, మున్సిపల్ చైర్మన్ బోయ రఘురామిరెడ్డిలు ప్రారంభించారు. అనంతరం ప్రజలనుద్దేశించి మాట్లాడారు. పట్టణంలో మంచి నీటితో పాటు మౌలిక సదుపాయలు ప్రతి వార్డుకు కల్పించి ప్రజలకు ఇబ్బంది లేకుండా చేస్తామన్నారు. ప్రజల అవసరాల నిమిత్తం 4వ వార్డులో పైప్‌లైన్ ఏర్పాటు చేశామన్నారు. ఇతర సమస్యలుంటే తన దృష్టికి కానీ, మున్సిపల్ చైర్మన్ దృష్టికి కాని తీసుకెళ్తే వెంటనే పరిష్కరిస్తామన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషన్ ఈవి రమణ బాబు, కౌన్సిలర్లు రామిశెట్టి వెంకటేశ్వర్లు, ఎంఆర్ ఎఫ్ రామాంజనేయరెడ్డి, గట్ల కోటిరెడ్డి, చంద్రా, నాగుల్‌మీరా, కో ఆప్షన్ మెంబర్లు, అల్లి జీవన్, వైఎస్సార్ సీపీ నాయకులు ఆదినారాయణ, మంజుల మల్లిఖార్జున్‌తో పాటు ఆ ప్రాంతానిక చెందిన మహిళలు, సచివాలయ కన్వీనర్లు తదితులున్నారు. మంచినీటి సౌకర్యం కల్పించిన సందర్భంగా ఆ ప్రాంత మహిళలు పిఆర్కే, బోయలకు స్వాగతం చెప్పి సత్కరించారు.

'మా నమ్మకం నువ్వే జగన్'



పేటసన్నెగండ్ల గృహ పర్యటనలో సుబ్రమణ్యం, వైఎస్సార్ సీపీ నాయకులు



కామేపల్లిలో మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమంలో పాల్గొన్న వైఎస్సార్ సీపీ నాయకులు

పిడుగురాళ్లరూరల్: ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పని చేస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని మండల కన్వీనర్ చల్లా పిచ్చిరెడ్డి అన్నారు. మండలంలోని జానపాడు, కామేపల్లి, బ్రాహ్మణపల్లి, వీరాపురం, కోనంకి, పందిటివారిపాలెం, జూలకల్లు తదితర గ్రామాల్లో మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. అర్హులైన ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలను అందజేస్తున్నామని తెలియజేస్తున్నారు. వలంటీర్లు, గృహసారథులు, సచివాలయ కన్వీనర్లు కలిసి ప్రతి ఇంటికి వెళ్లి జగనన్న చేసిన మేలును ఆ కుటుంబాలకు తెలియజేసి మా నమ్మకం నువ్వే జగన్ అనే స్టిక్కర్‌ను అంటించారు. కార్యక్రమంలో ఎంపీపీ అల్లు సత్యవతి, పిచ్చిరెడ్డి, మండల అభివృద్ధి కమిటీ చైర్మన్ ముడేల వెంకటేశ్వరరెడ్డి, మాజీ జెడ్పీటీసీ వీరభద్రునిరామిరెడ్డి, వైస్ ఎంపీపీ సాతులూరి బాబు, గార్లపాటి వెంకటేశ్వరరెడ్డి, మాజీ ఎంపీపీ గండికోట కోటేశ్వరరావు, మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షులు తాటికొండ చిన్న ఆంజనేయులురెడ్డి, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, వైఎస్సార్ సీపీ నాయకులు, గృహసారథులు, వలంటీర్లు పాల్గొన్నారు.

కారెంపూడి: 'జగనన్నే మా భవిష్యత్తు' కార్యక్రమం మండలంలో విజయవంతంగా కొనసాగుతోంది. రంజాన్ పండుగునాడు శనివారం కూడా మండలంలోని మిరియాల, పేటసన్నెగండ్ల గ్రామాల్లో కార్యక్రమాలు కొనసాగాయి. సచివాలయాల కన్వీనర్లు, వలంటీర్లు, గృహ సారథులు గ్రామాల్లోని కుటుంబాలను కలుస్తున్నారు. ఇప్పటి వరకు ప్రభుత్వం చేకూర్చిన లబ్ధి పట్ల కుటుంబాలు సంతోషాలు వ్యక్తం చేస్తున్నాయి. వైఎస్సార్ సీపీ నాయకులు, ప్రజా ప్రతినిధులు కూడా ఉత్సాహంగా కార్యక్రమంలో పాల్గొంటున్నారు. పేటసన్నెగండ్లలో మండల పార్టీ అధ్యక్షుడు కొంగర సుబ్రమణ్యం, ఎంపీటీసీ గాడిపర్తి రమాదేవి పూర్ణయ్య, ఉన్నం ఆదిశేష గిరిరావు, వెన్నపూసల బుల్లెబ్బాయి, మాచర్ల ఏడుకొండలు, మామిడి శేఖర్, అన్నారావు తదితరులు గ్రామంలో ఇంటింటా పర్యటనలో పాల్గొన్నారు. మిరియాల గ్రామంలో కోటిరెడ్డి, రాజశేఖరరెడ్డి తదితరులు గ్రామంలో ఇంటింటి పర్యటనలో పాల్గొంటున్నారు. సర్పంచ్ బత్తుల ఏడుకొండలు, ఉప సర్పంచ్ దారెడ్డి ప్రభాకరరెడ్డి, ఎంపీటీసీ కొమ్మిరెడ్డి విజయాఎర్రగురవారెడ్డి, సొసైటీ అధ్యక్షుడు కొమ్మిరెడ్డి నల్లగురవారెడ్డి సహకారంతో కార్యక్రమం కొనసాగుతోంది.

జగనన్న పాలన సంక్షేమ యుగం

ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి



లబ్ధిదారులకు సంక్షేమ పథకాల కరపత్రం అందజేస్తున్న ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి

దాచేపల్లి : ప్రజలకు ఇచ్చిన మాట నిలబెట్టుకుంటున్నామని, ప్రజలు కోరుకున్న సంక్షేమ పాలనా అందిస్తున్నామని గురజాల శాసనసభ్యుడు కాసు మహేష్‌రెడ్డి అన్నారు. మండలంలోని రామాపురం గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమంను శనివారం ఎమ్మెల్యే కాసు చేపట్టారు. ఎస్సీ కాలనీలో ఉన్న రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్‌అంబేడ్కర్, బాబు జగ్జీవన్‌రామ్, మహత్మ జ్యోతిరావు పూలే, వైఎస్సార్ విగ్రహాలకు పూలదండలు వేసి ఎమ్మెల్యే కాసు నివాళ్లర్పించారు. అనంతరం గ్రామంలోని ప్రతి గడపకు వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించి ప్రభుత్వం ద్వారా జరిగిన లబ్ధికి సంబంధించిన కరపత్రాలను ఎమ్మెల్యే కాసు అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాసు మాట్లాడుతూ..మునుపెన్నడు ఏ ప్రభుత్వం అమలు చేయని సంక్షేమ పథకాలను ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్నారని, ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో 95 శాతంకు పైగా నెరవేర్చామని చెప్పారు. కులాలు, మతాలు, పార్టీలు అసలే చూడకుండా అర్హతే ఆధారంగా ప్రజలకు ప్రభుత్వం సంక్షేమ పథకాలు అందజేస్తున్నామని, సంక్షేమ పాలకుడిగా సీఎం జగనన్నను జనం గుర్తించారని ఆయన తెలిపారు. వైఎస్సార్ పాలనా స్వర్ణయుగం అయితే జగనన్న పాలనా సంక్షేమంతో కూడిన స్వర్ణ యుగం అని ఎమ్మెల్యే కాసు అభిప్రాయపడ్డారు. గత టీడీపీ ప్రభుత్వం జన్మభూమి కమిటీలకు లంచాలు ఇస్తేనే అది కూడా టీడీపీ వారైతేనే ప్రభుత్వ పథకాలు వచ్చేవని, వైఎస్సార్ సీపీ ప్రభుత్వం లంచాలు లేని పారదర్శకమైన పాలనా అందిస్తూ ప్రజలందరూ నా వాళ్లే అనుకుని జగనన్న పథకాలు అందేలా చర్యలు తీసుకుంటున్నారని ఆయన తెలిపారు. ఎక్కడో రాష్ట్ర రాజధానిలో ఉండే సచివాలయం వ్యవస్థను గ్రామంలోకి తెచ్చిన ఘనత సీఎం జగన్‌కు మాత్రమే దక్కుతుందని, మన చుట్టూ పక్కల నివశిస్తూ నిరుద్యోగులుగా ఉన్న యువతీ, యువకులకు గ్రామ, వార్డు సచివాలయాల్లో ఉద్యోగ అవకాశాలు కల్పించారని ఆయన గుర్తు చేశారు. రామాపురంలో బ్రహ్మండమైన సచివాలయంను నిర్మించామని, ఇక్కడి సచివాలయం ద్వారానే ప్రజల సమస్యలన్నింటిని పరిష్కరిస్తున్నామని ఎమ్మెల్యే కాసు అన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ మూలగొండ్ల ప్రకాష్‌రెడ్డి, ఎంపీపీ కటకం జయశ్రీ, నగర పంచాయతీ చైర్మన్ కొప్పుల సుబ్బమ్మ సాంబయ్య, ఎంపీటీసీ ఆకూరి వెంకటరెడ్డి, పార్టీ మండల కన్వీనర్ కోట కృష్ణా, సర్పంచ్‌లు నన్నెబోయిన వెంకయ్య, గుర్రం సైదులు, మాజీ సర్పంచ్ కర్నాటి సైదారెడ్డి, మాజీ ఎంపీటీసీ ఆకూరి వీరారెడ్డి, నాయకులు పరిమి బాబు, గురవారెడ్డి, నాగిరెడ్డి, కుంపటి చింతయ్య, రామా సైదులు, గుర్రం వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

మొక్కజొన్న పంట దగ్ధం

రొంపిచర్ల: మండలంలోని కొనకంచివారిపాలెంలో మొక్కజొన్న పంట దగ్ధమైన సంఘటన శనివారం చోటు చేసుకుంది. ఆ గ్రామానికి చెందిన వీర్ల శ్రీనివాసరావు ఎకరం పొలంలో సాగు చేసిన పంట అగ్నికి ఆహుతైంది.అలవాల గ్రామం వైపునున్న పొలాల నుంచి వస్తున్న మంటలకు పంట దగ్ధమైందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రెండు రోజుల కిందటే మొక్కజొన్న కండెలు కోసి, పొలంలో కుప్పగా వేశామన్నారు.

ఘనంగా ప్రపంచ ధరిత్రి దినోత్సవం

వినుకొండ(నూజెండ్ల): లోకల్ టూ గ్లోబల్ అంతర్జాతీయ కార్యక్రమం ద్వారా జర్మనీకి చెందిన టీడీహెచ్ అనే అంతర్జాతీయ స్వచ్ఛంద సంస్థతో ఆర్.ఎల్.హెచ్.పి.మైసూర్ తోడ్పాటుతో స్థానిక హ్యాండ్స్ ఆఫ్ కంపాషన్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో శనివారం ప్రపంచ ధరిత్రి దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణ సమీపంలోని అరుంధతి కాలనీలో మొక్కలు నాటి ప్రతిజ్ఞ చేశారు. ర్యాలీ నిర్వహించి, మానవహారంగా ఏర్పడి విభిన్న కార్యక్రమాల ద్వారా ధరిత్రి దినోత్సవ ప్రాముఖ్యతను వివరించారు. టీడీహెచ్ ప్రతినిధి గోడె ప్రసాద్ మాట్లాడుతూ నేలను, పర్యావరణాన్ని కాపాడుకునేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలన్నారు. సంస్థ డైరెక్టర్ ఆనంద్ బెంజిమెన్, సిబ్బంది విద్యారావ్, సంధ్య, రమేష్ పాల్గొన్నారు.

5నుంచి ఉచిత వేసవి శిక్షణ తరగతులు

యడ్లపాడు: స్థానిక లూథరన్ హైస్కూల్లో విద్యార్థులకు ఉచిత వేసవి శిక్షణ శిబిరాన్ని నిర్వహిస్తున్నారు. యడ్లపాడు అభివృద్ధి కమిటీ విద్యా విభాగం ఆధ్వర్యంలో ఏటా నిర్వహిస్తున్న ఈ శిబిరాన్ని ఈ ఏడాది మేనెల 5వ తేదీ నుంచి ప్రారంభిస్తున్నట్లు నిర్వాహకులు చెప్పారు.